**మారిషస్‌కు ప్రధాన మంత్రి పర్యటన (మార్చి 11-12, 2025)**

మార్చి 07, 2025

మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గూలం ఆహ్వానం మేరకు మార్చి 12న జరిగే మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2025 మార్చి 11-12 తేదీలలో మారిషస్‌కు అధికారిక పర్యటన చేస్తారు. భారతీయ నౌకా సేనకు చెందిన ఒక నౌకతో పాటు భారతీయ సేనకు చెందిన ఒక దళం ఈ వేడుకలలో పాల్గొంటుంది. చివరగా 2015లో ప్రధానమంత్రి మారిషస్‌ను సందర్శించారు.

2. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి మారిషస్ అధ్యక్షునితో సమావేశం అవుతారు, ఆ దేశ ప్రధాన మంత్రితో భేటీ అవుతారు మరియు మారిషస్‌కు చెందిన సీనియర్ ఉన్నతాధికారులు మరియు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో చర్చలు జరుపుతారు. ప్రధానమంత్రి భారతీయ మూలాలు కలిగిన ప్రజలతో సంభాషిస్తారు మరియు భారతదేశం అందించిన గ్రాంట్‌తో నిర్మించబడిన సివిల్ సర్వీస్ కాలేజ్ మరియు ఏరియా హెల్త్ సెంటర్ లను ప్రారంభిస్తారు. ఈ పర్యటన సమయంలో అనేక అవగాహన ఒప్పందాలు (ఎంఒయులు) పై ఇరు దేశాలు సంతకాలు చేస్తాయి.

3. ఉమ్మడి చరిత్ర, సాంస్కృతిక మరియు ప్రజల మధ్య సంబంధాలతో భారతదేశం మరియు మారిషస్ సన్నిహితమైన మరియు ప్రత్యేకమైన అనుబంధాన్ని కలిగి ఉన్నాయి. అంతేకాకుండా, భారతదేశం యొక్క విజన్ సాగర్, అంటే సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్ (ప్రాంతంలోని అందరి రక్షణ మరియు అభివృద్ధి), లో మారిషస్ ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.

4. భారతదేశం మరియు మారిషస్ మధ్య బలమైన మరియు శాశ్వత బంధాన్ని ఈ పర్యటన పునరుద్ఘాటిస్తుంది మరియు అన్ని రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడానికి రెండు దేశాలు చూపుతున్న నిబద్ధతను బలపరుస్తుంది.

న్యూఢిల్లీ

మార్చి 07, 2025